క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల కోర్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నూతన గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా పిన్నం శ్రీశైలం, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా అన్నెపు గణేష్, ఉపాధ్యక్షులుగా ఎరుకల శ్రీరాం, బిచ్చాల ఎల్లేష్, ప్రధాన కార్యదర్శిగా తోటకూరి పాండు, కార్యదర్శిగా నకిరేకంటి శ్రీనువాసు, సహాయకార్యదర్శులుగా ఉడత అశోక్, దంతూరి నర్సింహ, కోశాధికారిగా జిన్న బాలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం..

సంస్థాన్ నారాయణపురం: పద్మశాలి చేనేత సహకార సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెరిపల్లి లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా సింగం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా విడెం సాయికిషోర్, కోశాధికారిగా దోర్నాల కృష్ణ, సహాయ కార్యదర్శిగా గంజి అంజయ్యలను ఎన్నుకున్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): ఈ నెల 29న కప్రాయపల్లిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ క్లస్టర్ స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని పలుగ్రామాల్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆత్మీయ సమ్మేళన సమావేశం కన్వీనర్ లగ్గాని రమేష్ గౌడ్, ఉప్పలయ్య యాదవ్, కాంబోజు భాను, నాయకులు గడ్డమీది రమేష్ గౌడ్, వంజాల వెంకటేష్, మల్లేల పర్వతాలు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

వలిగొండ : మండలంలోని పులిగిల్ల గ్రామంలో గల శ్రీ కనక దుర్గా మాత ఆలయ అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త నక్కల మాధవరెడ్డి రూ. 50 వేల విరాళాన్ని గురువారం సర్పంచ్ జక్క వెంకట్ రెడ్డి కి అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశం, జక్కిడి చంద్రారెడ్డి, స్వామి, మల్లయ్య, రమేష్, మనోజ్, శ్రీశైలం, ఎల్లయ్య పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి కృషి

రామన్నపేట : గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎంపీటీసీ వనం హర్షినిచంద్రశేఖర్, సర్పంచ్ జెల్లెల లక్ష్మమ్మపెంటయ్య అన్నారు. మండలంలోని కొమ్మాయిగూడెంలో ఎంపీటీసీ నిధులతో చేపట్టిన సీసీడ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లి అంజయ్య, గుర్జాల అంజిరెడ్డి, రమేష్, గోపగోని సహదేవ్, రేపాక రమేష్, తిరుపాల పాండు, సాలయ్య, వీరమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరిటౌన్ : గ్రంథాలయాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి రైటింగ్ ప్యాడ్స్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, కార్యదర్శి ఎం సుధీర్, ఉద్యోగులు, మధుసూధన్‌రెడ్డి, యాదగిరిస్వామి, శ్రీనివాస్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

బీబీనగర్: మండలంలోని కొండమడుగులోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, నాయకులు పెంటయ్య, అంజయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలి

బొమ్మలరామారం : రజకులపై జరుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రమేష్, మైలారం లక్ష్మయ్య, బ్రహ్మచారి, బాలకృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

లైసెన్సు తీసుకోవాలి

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని దుకాణదారులు లైసెన్సు తీసుకోవాలని ఫుడ్ సేఫ్టీ డెసిగ్నేటెడ్ జిల్లా అధికారి సుమన్‌కల్యాణ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళాను నిర్వహించారు. కార్యక్రమంలో సీఎచ్ఓ మనోరమ, ఎంపీఎచ్ఈఓ ఇస్తారి, గంగాధర్, శివ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

భువనగిరిటౌన్ : పట్టణ పరిధిలోని 3వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. జనరల్ ఫండ్ నిధుల నుంచి రూ. 2.50లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

వీల్ చైర్ బహూకరణ

మోత్కూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే వృద్ధులు, వికలాంగుల కోసం ప్రభుత్వ ఉపాధ్యాయుడు గట్టు వెంకటేశ్వర రావు గురవారం వీల్ చైర్‌ను వైద్యాధికారి డాక్టర్ హేమంత్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, ఏఎస్ఎంలు సైదమ్మ, గురువమ్మ పాల్గొన్నారు.

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

భువనగిరి : మండలంలోని వడపర్తిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి ప్రారంభించారు. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, నాయకులు ఎడ్ల సత్తిరెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మసీదుగూడెం, నక్కలగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వాకిటి భూలక్ష్మమ్మ, భూపాల్‌రెడ్డి, కాయితి రమేష్‌గౌడ్, ఎంపీటీసీ బద్దం కొండల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మర్రి రాంరెడ్డి, రూపమ్మ, మల్లయ్య, దూర్క కృష్ణ, ముప్పిడి శ్రీనివాస్, రమేష్, నర్సింహ, యాస బుచ్చిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శేఖర్, సత్తిరెడ్డి, మల్లారెడ్డి, రఘురాంరెడ్డి పాల్గొన్నారు.


మోత్కూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, సీఈఓ వరలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు చింతల విజయభాస్కర్‌రెడ్డి, చాతరాశి అంజయ్య, సంఘం డైరెక్టర్ సామ పద్మారెడ్డి, రైతు కోఆర్డినేటర్ మొగుళ్ల రవీందర్‌రెడ్డి, చెడిపల్లి రఘుపతి, దేవాలయ చైర్మన్ పంజాల మహేందర్, పసునూరి చంద్రయ్య, రాజిరెడ్డి, మలిపెద్ది యాదిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, విజయ్, వెంకటేశ్వర్లు, నాగరాజు, సైదులు, మహిపాల్‌రెడి పాల్గొన్నారు.


చౌటుప్పల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్‌విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి

కొనుగోలు కేంద్రం పరిశీలన

అడ్డగూడూరు : మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వలో సింగిల్‌విండో అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ రామకృష్ణ, ఎస్‌ఐ ఉదయ్‌కిరణ్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన స్థలానికి సంబంధించిన వివాదాన్ని పరిష్కరించి పీఏసీఎస్ సీఈఓ వెంకటేశ్వర్లుకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిచాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం, కొండమడుగు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు షాయిదాబేగం, శోభారాణి, రహీమున్నీసా,అనూష తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వేములకొండలోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడ లక్ష్మమ్మ, సువర్ణ, వెంకటేశ్వరమ్మ, శారద పాల్గొన్నారు.


వలిగొండ : గ్రాడ్యుయేషన్ డే వేడుకలో పాల్గొన్న చిన్నారులు

సీపీఆర్ విధానంపై అవగాహన అవసరం

బొమ్మలరామారం : సీపీఆర్ విధానంపై అవగాహన అవసరమని డాక్టర్ విజయ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఐసీడీఎస్,ఎన్ఆర్ ఈజీఎస్, ప్రజా ప్రతినిధులకు గురువారం సీపీఆర్ విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,ఎంపీడీఓ సరిత, ఎంపీఓ మాళిని, ఎంఆర్ఐ విజయ్ కుమార్, శ్రావణ్ కుమార్, మురళిధర్, జనార్దన్, నాగరాణి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

భూదాన్‌పోచంపల్లి : నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ . 45 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి డిగ్రీ కళాశాల 1991–94 బ్యాచ్‌కి చెందిన డిగ్రీ విద్యార్థులు గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అనిత, గీత, అశాలత, స్వర్ణలత, మాదవి, జ్యోతి, అరుంధతి,శ్రీ వాణి, వెంకటలక్ష్మి, సతీష్,మలేష్, రాజన్, కృష్ణ, శ్రీను, శ్రవన్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని బస్వాపురం గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2004–05 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి న గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు శశికుమార్, రిటైర్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, సోమన్న, సోమయ్య, రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఘనంగా భగీరథ మహర్షి జయంతి

భువనగిరి : పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎంపీపీ నరాల నిర్మల పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, రాసాల మల్లేష్, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, ఎంపీఓ అనురాధదేవి, ఏపీఓ బాలస్వామి, శ్రీధర్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం భగీరథ మహర్షి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్లు భగత్, బాలరాం, అధికారులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల పరిషత్ కార్యాలయంలో గురువారం భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పద్మావతి, ఏపీఓ రమేష్ పాల్గొన్నారు.

గుండాల : భగీరథ మహర్షి జయంతిని గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ తాండ్ర అమరావతి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, సూపరింటెండెంట్ మల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఎంటీఏ పల్లవి, రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


భువనగిరి : భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ నిర్మల

వలిగొండ : మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గురువారం భగీరథ మహర్షి జయంతిని నిర్వహించారు. స్థానిక బీసీ విద్యార్థి వసతి గృహంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డెన్ సునీల్, వెంకన్న, వెంకటరమణ, పాలకుర్ల వెంకన్న, ఆఫ్రోజ్, సాయిని యాదగిరి పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం భగీరథ మహర్షి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, ఎంపీడీఓ సరిత, ఎంపీఓ మాలిని, మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్, ఎంపీటీసీ ఈదమ్మ, జూపల్లి భరత్, బండి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : మహర్షి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

మోత్కూరు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, ఎంపీఓ ఎండీ.రవూఫ్‌అలీ, ఆర్.ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


మోటకొండూర్ : చెక్కులు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీలోని 12 వార్డుకు చెందిన పలువురి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, కౌన్సిలర్ బూడిద సురేందర్, తాళ్లపల్లి నాగరాజు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, వెంకటయ్యగౌడ్, సాయి యాదవ్, సీస కృష్ణగౌడ్, భరత్‌గౌడ్, బబ్బూరి శ్రీధర్, బిట్టు హరీష్, కళ్లెం స్వాతి, చంద్రంగౌడ్, రామస్వామి, లింగం, రాజాలు, సత్తయ్య, యాదగిరి తదితరులున్నారు.

మోటకొండూర్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సంగపాక భవానికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కును గురువారం జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాదగాని వెంకటేష్, పాండు, గంగరాబోయిన రమేష్, గుర్రాల రవి, స్వామి, పన్నీరు భరత్, శ్రీనివాస్, బీరప్ప ఉన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని ఫక్కీరుగూడెం, మేడిపల్లి, మైలారం తండా, నాగినేనిపల్లి, తిర్మలగిరి, హాజీపూర్, మల్యాల, బొమ్మలరామారం గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను గురువారం ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మేడబోయిన గణేష్, సుర్వీ గోవింద్ గౌడ్, నునావత్ అశోక్ నాయక్, తిరుమల కవితా వెంకటేష్ గౌడ్, బిట్టు శ్రీనివాస్, రాంపల్లి మహేష్ గౌడ్, జూపల్లి భరత్, ఎంపీటీసీ లతా నర్సింహ, కిష్టయ్య, శంకరయ్య, కుమార్ నాయక్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : చెక్కులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా

తుర్కపల్లి: మండలంలోని ముల్కలపల్లి, జేతురాంతండా, చోక్లతండా, పెద్దతండా, రుస్తాపూర్, మోతీరాం తండా, రామోజీనాయక్ తండాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ బీకూ నాయక్, సర్పంచ్‌లు ఇమ్మడి మల్లప్ప, బాబునాయక్, బిచ్చునాయక్, సరిత, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మోటకొండూర్: మండల కేంద్రంతో పాటు ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను గురువారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూమండ్ల సుధీర్, అనంతుల జంగారెడ్డి, ఎండీ బురాన్, మోహన్‌గౌడ్, శ్రీనివాస్, గాదగాని వెంకటేష్, గంధమల్ల పాండు, భరత్ ఉన్నారు.

వలిగొండ : మండలంలోని మల్లెపల్లికి చెందిన దొడ్డి స్వామికి సీఎం రిలీఫ్ ఫండ్‌నుంచి మంజూరైన రూ. 28వేల చెక్కును గురువారం స్థాకి బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెలింగస్వామి, నరేష్ , నరసింహ, శ్రీశైలం, సుధాకర్, రామచంద్రు, గోళ్ల గణేష్ , కృష్ణ , సత్తయ్య, రణదేవ్, ప్రశాంత్, రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

ఆలేరురూరల్ : ప్రభుత్వరంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని పద్మావతి గార్డెన్‌లో గురువారం జరిగిన సీపీఐఎం పట్టణ, మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల బాధలను, కష్టాలను గాలికొదిలేసి కార్పొరేట్లకు మోదీ ప్రభుత్వం భజన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోరిగాడి రమేష్, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, బాలరాజు, ఆంజనేయులు, అశోక్, విప్లవ్, తులసయ్య, దాసు, రాజు, ఉప్పలయ్య, కిష్టయ్య, రమేష్, గణేష్, శివ, రాజేష్, శంకరయ్య, సుదర్శన్, లక్ష్మి, ఐలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాలరాజు

గ్రేడ్‌ల పేరుతో రైతులను మోసం చేయొద్దు

చౌటుప్పల్ :కొనుగోలు కేంద్రాలకు రైతులు అమ్మకానికి తెచ్చిన ధాన్యాన్ని పారదర్శకంగా తీసుకోవాలని, గ్రేడ్‌ల పేరుతో మోసం చేయవద్దని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్‌లో గురువారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి షరతులు ధాన్యం తీసుకోవాలని, వారం రోజుల్లో బిల్లులు చెల్లించాలన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి గంగదేవి సైదులు, నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, రాగీరు కిష్టయ్య, తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ, అంతటి అశోక్, చెన్నబోయిన వెంకటేశం, చింతల సుదర్శన్, వెంకటేష్, కొండె శ్రీశైలం,బాలరాజు, అలివేలు, శేఖర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. గురువారం మండలంలోని కనుముకుల గ్రామంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే ఊరుకోబోమన్నారు. సమావేశంలో నాయకులు కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, నెల్లికంటి జంగయ్య, దుబ్బాక జగన్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం) : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ఆత్మకూరు(ఎం): తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. మండలంలోని కూరెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు యాదయ్య, ఐలయ్య, మల్లయ్య, ఇస్మాయిల్, పాపయ్య, సత్తమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రామన్నపేట : ఈనెల 29న హమాలీ కార్మికులు నిర్వహించ తలపెట్టిన లేబర్ కమీషనరేట్ ముట్టడికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మండలంలోని రంగమ్మగూడెంలో గురువారం హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బూడిద భిక్షం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, బెక్కంటి రమేష్, పి.నరసింహ, నల్ల ముత్తయ్య, మహేష్, నరసింహ, కన్నెబోయిన సత్యనారాయణ, శ్రీశైలం, బుర్ర సైదులు, లింగస్వామి, వెంకన్న పాల్గొన్నారు.

ఆలయ కమిటీలో చోటు కల్పించాలి

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహా స్వామి ఆలయ కమిటీలో ఆ గ్రామ యాదవులకు చోటు కల్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. గురువారం ఆ గ్రామ యాదవులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలోని యదవులకు ఆలయ కమిటీలో ప్రాధాన్యం ఇవ్వకుండా బయటి వ్యక్తులను ఆలయ బోర్డు చైర్మన్ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, శ్రీకాంత్, మహేష్, నవీన్, మచ్చేందర్, మల్లేష్, రమేష్, జక్కల మత్సగిరి, కొత్త రామచంద్రు, నవీన్, సుభద్ర, యాదమ్మ, నర్సింహ పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీసీఎస్ కంపెనీ ప్రతినిధులు

భువనగిరి : పట్టణంలోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులకు గురువారం టీసీఎస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులు ఉద్యోగ అవకాశాల పై పవర్‌పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మణిపాల్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ సీహెచ్ నవీన్, అధ్యాపకులు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గుండాల : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాండ్ర అమరావతి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఎ.సురేందర్, శేఖర్, పరశురాములు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలోని 2,3వార్డులో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ గాడిపల్లి శ్రావణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్‌గౌడ్, కవిత రామచంద్రం, భాగ్య సిద్దిరాములు, బల్ల మురళి, కనకరాజు, కటకుకం పెంటమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

భువనగిరి : మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన కుండే బీరమ్మ(63) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ నిధి నుంచి మృతురాలి కుటుంబానికి రూ. 30 వేల ఆర్థిక సాయాన్ని చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహ్మారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, డైరెక్టర్లు శంకరయ్య, వెంకట్‌రెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామానికి చెందిన రంగ లింగస్వామికి 2008–09 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు గురువారం రూ. 22వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో దేవ శ్యాంసుందర్, కంచర్ల మధుసూదన్, పల్లెకాడు దర్శన్, మహేష్, నెల్లికంటి శ్రీకాంత్, షేక్ మహ్మద్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని జానకీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బెల్లంకొండ వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వడ్డెపల్లి రవి గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సమ్మయ్య , ఉపసర్పంచ్ రవి, లలిత, భిక్షం, కొమ్మిడి సతీష్ రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మే డేను ఘనంగా జరుపుకోవాలి

భువనగిరిటౌన్ : మే డే వేడుకలను ఘనంగా జరపుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. గురువారం మేడే ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శోభన్‌బాబు, లక్ష్మ య్య, భాస్కర్, బస్వయ్య పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలి

సంస్థాన్ నారాయణపురం : కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సీఐటీయూ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కొంగరి మారయ్య, పనికర్ల యాదయ్య, జెనిగల నర్సింహ్మా, నందిపాటి అండాలు, పిట్ట గాలయ్య, నెల్లికంటి జంగయ్య, ఆంజనేయులు, క్రాంతి, లక్ష్మయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ యశోద అన్నారు. పట్టణ కేంద్రంలోని 13వ వార్డు పరిధిలో పద్మశాలి కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం పరిశీలించారు. కంటి వెలుగు శిబిరం ముగింపు సందర్భంగా వైద్యబృందాన్ని పలువురు నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో వెంకటేశం, తొర్పునూరి నర్సింహ, కాటమరాజు, జయంత్‌కుమార్, సత్యనారాయణ, శశికళ, వసంత, మానస, పద్మశ్రీ, కళావతి, విజయలక్ష్మి, మాధవి, ఫర్హత్, ఉన్నారు.

వలిగొండ : కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కీసరి రాంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సంగెంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, ఉండాటి వెంకటేశం, బద్దం సంజీవరెడ్డి, కొమిరె వెంకటేశం, విజయ కాంత్, పెంటయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వాహనాల తనిఖీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పోతాయిగడ్డ వద్ద గురువారం రాత్రి ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి వాహనాల తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేశారు.

షాపింగ్ కాంప్లెక్స్ మడిగల వేలం వాయిదా

మోత్కూరు : ఈ నెల 28న నిర్వహించాల్సిన మోత్కూరు వ్యవసాయ మార్కెట్ వద్ద నిర్మించిన నూతన మడిగల వేలాన్ని వాయిదా వేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పది మడిగలకు అనుకున్న విధంగా దరఖాస్తులు రాకపోవడంతో వేలం పాటలను వాయిదా వేశామన్నారు. త్వరలో వేలం జరిగే తేదీని తిరిగి ప్రకటిస్తామని తెలిపారు.

ర్యాలీని జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : నల్లగొండలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరుద్యోగుల నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ అన్నారు. పట్టణ కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, నాయకులు కళ్లెం దయాకర్‌రెడ్డి, పల్చం శ్రీను, పందుల రాజేష్, శ్యామ్, కృష్ణ, గోపాల్, ముస్కు రాజేశ్వర్‌రెడ్డి, చరణ్, భార్గవ్, నవీన్, రాంబాబు, శ్రీకాంత్, శ్రావణ్, మహేష్, శివ పాల్గొన్నారు.

పీఎఫ్ స్కీమ్‌పై అవగాహన

బీబీనగర్: పమండలంలోని చిన్నరావుపల్లి గ్రామ పరిధిలో గల హిందుస్థాన్ సానిటరీవేర్ పరిశ్రమలో పీఎఫ్ స్కీంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి మహమ్మద్ జమీల్, జూనియర్ అసిస్టెంట్ హర్షవర్ధన్, పరిశ్రమ జీఎం రమేష్‌బాబు పాల్గొన్నారు.

వాసాలమర్రిలో పుత్రకామేష్టి యాగం

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గురువారం పాండురంగ ఆశ్రమం ఆధ్వర్యంలో పుత్రకామేష్టి యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుడు వంశీక్రిష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాండురంగ ఆశ్రమ నిర్వహకులు అప్పాల సత్యనారాయణ శర్మ , మధుసూదన్‌శర్మ, రాధపతి శర్మ, సత్యం, జైన్ కుమారస్వామి, ప్రభాకర్‌గుప్తా, శేఖర్ గుప్తా, తడక క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

రామన్నపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో హెల్త్‌క్లబ్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఉస్మానియా ఆసుపత్రి వైద్యులతో సహకారంతో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల, హెల్త్‌క్లబ్ కన్వీనర్ కె.అనిత, రమాదేవి, యాదగిరి, మధు, పాండు నాయక్, చిత్రలేఖ, పూజ, శ్రీనివాసన్, సనాతన్ పాల్గొన్నారు.